సాక్షి
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 12 । మార్చి । 2023



గవర్నర్‌తో 'హక్కుల' కమిషన్

పెదకాకాని: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మానవ హక్కుల కమిషన్ చైర్మన్ సీతారామ మూర్తి, సభ్యులు సుబ్రహ్మణ్యం, డాక్టర్ శ్రీనివాస రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.



ముగిసిన బ్రహ్మోత్సవాలు

గంపలగూడెం: మండలంలోని నెమలి గ్రామంలో వేంచేసిన వేణుగోపాలస్వామి ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాలు ఆరు రోజులు కొనసాగాయి.

వటపత్రశాయి అలంకారంలో శ్రీవారు



మంగళగిరి: శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆస్థాన అలంకారోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు వటపత్రశాయి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ ఉత్సవానికి కైంకర్యపరులుగా హైదరాబాద్‌కు చెందిన మేళ్ల చెరువు సీతామహాలక్ష్మి వ్యవహరించారు.

ఆందోళన వద్దు.. అప్రమత్తతే మందు

- నెల రోజులుగా నమోదవుతున్న హెచ్3ఎన్2 కేసులు
- ఐదు నుంచి వారం రోజుల్లో నయమవుతున్న వ్యాధి
- కొందరిలో పది రోజుల వరకూ జలుబు, దగ్గు లక్షణాలు
- తగు జాగ్రత్తలు అవసరం అంటున్న వైద్యులు
- చేతుల పరిశుభ్రత, మాస్కు ధరించడం ముఖ్యమని సూచన



లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఒకరిద్దరు జ్వరం, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఒంటి నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారిలో కొందరికి పరీక్ష చేయగా హెచ్3 ఎన్2 ఇన్‌ఫ్లూయెంజా వైరస్ సోకిందని నిర్ధారణ అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తంగా చేసింది. జ్వరం తగ్గకుండా మూడు రోజుల పాటు ఉన్న వారిని గుర్తించి హెచ్3ఎన్2 వైరస్ పరీక్ష చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాక వారం నుంచి పది రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరబాధితులను గుర్తించాలని ఆదేశాలు ఇచ్చింది. కొత్త ఇన్‌ఫ్లూయెంజా వైరస్ ప్రాణాంతకం కాకపోయినా, ఎక్కువ రోజుల పాటు దాని దుష్ఫలితాలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

లక్షణాలు ఇవీ..

- ఎక్కువ మందికి గొంతునొప్పితో ప్రారంభమై జలుబు, జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.
- కొంత మందిలో చలి, వాంతులు, ముక్కు కారడం, అధిక తుమ్ములు వంటి లక్షణాలు ఉంటున్నాయి.
- జ్వరం మూడు నుంచి ఐదు రోజుల్లో తగ్గిపోతున్నా, దగ్గు మాత్రం రెండు నుంచి మూడు వారాల పాటు ఉంటుంది.
- చాలా అరుదుగా ఆయాసం వచ్చే అవకాశం ఉంది.
- పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో దీని ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు వైద్యులు చెపుతున్నారు.
- ఈ లక్షణాలతో ప్రభుత్వాస్పత్రి జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్ విభాగాలతో పాటు, ప్రైవేటు ఆస్పత్రులకు కూడా రోగులు వస్తున్నారు.

హెచ్3 ఎన్2పై ఆందోళన వద్దు

- హెచ్3 ఎన్2 వైరస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు.
- ముక్కు నుంచి గొంతు మధ్యలోనే ఈ ఫ్లూ వైరస్ ప్రభావం చూపుతుంది.
- కరోనా వైరస్ లాగా ఊపిరితిత్తుల్లో చొచ్చుకుపోయే స్వభావం దీనికి లేదు.
- వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న అతి కొద్ది మందిలో ఊపిరితిత్తుల్లోకి వెళ్లి నిమోనియాకు దారి తీయొచ్చు.
- ఇప్పటి వరకూ నమోదైన కేసుల్లో రోగులను ఆస్పత్రిలో చేర్చాల్సిన అవసరం రాలేదు.
- వైద్యుల సిఫార్సు లేకుండా యాంటీబయోటిక్ మందులు వాడరాదు.

ముందు జాగ్రత్తలతో మేలు

- తరచూ చేతులను సబ్బుతో శుభ్రంచేసుకోవాలి.
- బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా మాస్కు ధరించాలి.
- జనం రద్దీగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి.
- తరచూ శుభ్రమైన నీటిని తాగాలి.
- జ్వరం, ఒంటి నొప్పులు ఉంటే పారాసెటమాల్ మాత్ర వేసుకోవాలి.
- బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయరాదు.

అప్రమత్తంగా ఉండాలి



ఏటా సీజన్ మారే సమయంలో జ్వరాలు వస్తుంటాయి. ఈ ఏడాది ఫ్లూ జ్వరాలు వస్తున్నాయి. కొందరికి రెండు వారాల పాటు దగ్గు ఉంటోంది. జలుబు, జ్వరం, గొంతునొప్పి వంటి లక్షణాలు ఉన్న వారు ఆందోళన చెందకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్తే పరీక్ష చేసి మందులు ఇస్తారు. ఇప్పటి వరకూ సీరియస్ అయిన వారు ఎవరూ లేరు. ఓపీ సేవలతోనే హెచ్3ఎన్2 తగ్గిపోతోంది.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, ఎన్టీఆర్ జిల్లా

పిల్లల్లో లక్షణాలు



జలుబు, జ్వరం, దగ్గు వంటి లక్షణాలతో పిల్లలు ఎక్కువ మంది ఆస్పత్రులకు వస్తున్నారు. వారిలో కొందరికి పదిహేను రోజుల పాటు దగ్గు తగ్గడం లేదని చెపుతున్నారు. అంతే కాదు జ్వరం కూడా కొందరిలో ఐదు నుంచి ఆరు రోజులు ఉంటోంది. అయితే ఎవరికీ సీరియస్ అవడం, ప్రాణాపాయం లేదు. హెచ్3 ఎన్2 వైరస్ ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాప్తి చెందుతున్నందున అప్రమత్తంగా ఉండాలి. ఆ లక్షణాలు ఉన్న పిల్లలను స్కూలుకు పంపకుండా ఉండటం మంచిది.

– డాక్టర్ ఎస్.ఎస్.విఠల్‌రావు, పిల్లల వైద్య నిపుణుడు, రిటైర్డ్ ప్రిన్సిపాల్, సిద్ధార్థ వైద్య కళాశాల

గ్రామాల్లో యోగా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గ్రామాల్లో యోగా కేంద్రాలు, వాకింగ్ ట్రాక్‌లు, లాఫింగ్ క్లబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఆయన శనివారం గూగుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పించిందన్నారు. పేదలకు ఇంటి వద్దే వైద్యసేవలు అందించాలని లక్ష్యంతో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 1.34 లక్షల మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 25,500 మంది రక్తపోటు, 24,500 మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. 6,200 మంది గర్భిణులు, 3,430 మంది బాలింతలను వైద్య పరీక్షలు చేసి 450 మందికి రక్తహీనత ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారని పేర్కొన్నారు. వ్యాయామం, యోగా చేయడం ద్వారా మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను అదుపులో ఉంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలో యోగా కేంద్రాలు, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు మండల అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విజయవాడ కార్పొరేషన్‌లో ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉండటంతో ఎన్‌సీడీ సర్వే ఆలస్యమవుతోందని కలెక్టర్‌కు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. ఎన్‌సీడీ సర్వేను మునిసిపల్ అధికారులు, ఎంపీడీఓలు పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదికలను అందజేయాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.సుహాసిని, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి, వైద్యాధికారులు నరసింహానాయక్, నవీన్, పద్మావతి, మోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



కృష్ణలంక(విజయవాడతూర్పు): విద్యతోపాటు అన్ని రంగాల్లో బాలికలు రాణించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సూచించారు. జీవితంలో ఉన్నతస్థాయికి ఎదిగేందుకు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం కోరమండల్ బాలికల ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ముఖ్య అతిథి హారిక మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏటా అమ్మ ఒడి కింద రూ.15 వేలు విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో జమచేసి చదువులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. కోరమండల్ సంస్థ 18 ఏళ్లుగా పలు జిల్లాల్లో జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3,500 ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం గతేడాది తొమ్మిదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 237 విద్యార్థినులకు రూ.15 లక్షల విలువైన నగదు పురస్కారాలను అందజేశారు. ఉత్తమ మహిళ రైతు అవార్డును తోట్లవల్లూరు మండలం పాములంకకు చెందిన పాముల రాణికి అందజేసి సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి ఎం.విజయభారతి, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు జి.వి.సుబ్బారెడ్డి, హెచ్‌ఆర్ ఇన్‌చార్జి కొండిపర్తి సుధాకర్, రీజినల్ బిజినెస్ హెడ్ చక్రవర్తి, డీజీఎం సచ్చిదానంద రెడ్డి పాల్గొన్నారు.

రామాలయానికి ఎమ్మెల్యే రూ.4 లక్షల విరాళం



గన్నవరం: బాపులపాడు మండలం బొమ్ములూరులో శ్రీసీతారామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ రూ.4 లక్షలు నగదు విరాళం ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్ష, కన్వీనర్లు నక్కా గాంధీ, అవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ యర్రగొళ్ల నగేష్ చేతుల మీదుగా విరాళాన్ని శనివారం ఆలయ కమిటీకి అందజేశారు. గన్నవరం ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, సర్పంచి కాటూరి విజయభాస్కర్, పీఏసీఎస్ అధ్యక్షుడు యర్రంశెట్టి రామాంజనేయులు, ఏఎంసీ డైరెక్టర్ గండేపూడి రాణి, ఎంపీటీసీ సభ్యులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన భక్తులు శనివారం రూ.లక్ష విరాళం సమర్పించారు. కానూరులోని గౌరీశంకర్ నగర్‌కు చెందిన సీహెచ్.అప్పారావు కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళాన్ని అందజేసింది. గుడివాడ గౌరీశంకరపురానికి చెందిన వి.నాగేంద్ర సత్యసాయి లీల కుటుంబం వి.సత్య నాగ బ్రహ్మ శివ శంకరరావు పేరిట నిత్యాన్నదానానికి రూ.1,00,116 విరాళం సమర్పించింది. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. పాలక మండలి సభ్యుడు బుద్దా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన తిరుపతమ్మ తిరునాళ్ల



పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): గ్రామంలోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి చిన్నతిరునాళ్ల మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. భక్తులు స్థానిక మునేరులో స్నానాలు చేసి పాలు, పొంగళ్లతో అమ్మవారిని దర్శించుకొని బోనాలు, మొక్కులు చెల్లించారు. ఐదు రోజుల పాటు కొనసాగిన ఈ తిరునాళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి పర్యవేక్షణలో గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో దేవస్థానం అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. నందిగామ డీఎస్పీ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీఐ నాగమురళి పర్యవేక్షణలో ఎస్ఐ హరిప్రసాద్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

దిగుబడులు అధరహో



కంకిపాడు మండలం ప్రొద్దుటూరులో మినుము నూర్పిడి పనుల్లో కూలీలు



మినుములను జల్లెడ పడుతున్న కూలీలు

- రైతులకు లాభసాటిగా అపరాల సాగు
- ఏటేటా మద్దతు ధర పెంచుతున్న ప్రభుత్వం
- బహిరంగ మార్కెట్‌లో మద్దతుకు మించి ధర
- హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్న రైతులు

కంకిపాడు(పెనమలూరు): ఉమ్మడి కృష్ణా జిల్లాలో రబీలో సాగుచేసిన అపరాల దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. మార్కెట్లు అ'ధర'హో అంటున్నాయి. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏటా మద్దతు ధరను పెంచుతూ బాసటగా నిలుస్తోంది. ప్రభుత్వ మద్దతు ధరకు మించి మార్కెట్‌లో రేటు పలుకుతోంది. అధిక దిగుబడులు, లాభసాటి ధరలతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో సాగు ఇలా..

ఈ ఏడాది రబీ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా రైతులు అపరాల సాగు వైపు మొగ్గుచూపారు. పంట మార్పిడి ద్వారా కలిగే ప్రయోజనాలను వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయిలో ప్రచారం చేసింది. ఈ నేపథ్యంలో రబీ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా రైతులు మినుము, పెసర వంటి అపరాల పంటలను ప్రధానంగా సాగు చేశారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా 1.10 లక్షల హెక్టార్లలో మినుము, 4,018 హెక్టార్లలో పెసర సాగయింది. ఎన్టీఆర్ జిల్లాలో మినుము 157 హెక్టార్లు, పెసర 120 హెక్టార్లలో సాగు చేశారు. పంట కాలం పూర్తి కావటంతో రైతులు మినుము, పెసర తీత పనుల్లో నిమగ్నమయ్యారు. దాదాపు అన్ని గ్రామాల్లోనూ తీత పనులు తుదిదశకు చేరుకోగా, కుప్ప నూర్పిడి పనులు ఊపందుకుంటున్నాయి. అపరాల తీత పనులు, గాలి గూళ్లు వేయటం, కుప్పల ఏర్పాటు పనుల్లో రైతులు, కూలీలు బిజీగా ఉన్నారు.

ఏటా పెరుగుతున్న మద్దతు ధర

రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏటా మద్దతు ధరలను పెంచుతోంది. 2020–21లో మినుము క్వింటా రూ.6 వేలు, పెసర రూ.7,196, 2021–22 సీజన్‌లో మినుము రూ.6300, పెసర రూ.7,275, 2022–23 సీజన్‌లో మినుము రూ.6,600, పెసర రూ.7,755 చొప్పున మద్దతు ధర ప్రకటించింది. గత సీజన్‌లో జిల్లాలోని ఉయ్యూరు తదితర మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి అపరాలను కొనుగోలు చేసి మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవటంతో రైతులకు ఊరట లభించింది. ప్రస్తుతం పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. అంతేకాకుండా మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్‌లో మినుముకు హెచ్చు ధర లభిస్తోంది. ప్రస్తుతం క్వింటా ధర రూ.7 వేలు పలుకుతోంది. పెసర రూ.7,600 వరకు పలుకుతోంది. తమిళనాడు రాష్ట్రానికి అపరాలు ఎగుమతి అధికంగా జరుగుతోంది. అక్కడి వ్యాపారులతో స్థానిక వ్యాపారులు మధ్యవర్తిత్వం నడిపి అపరాలను ఎగుమతి చేస్తున్నారు. దీంతో మినుము ధర పెరుగుదలకు కారణమైంది. పంటకు డిమాండ్ పెరుగుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆశాజనకంగా పంట దిగుబడులు

ఈ సీజన్‌లో అపరాల దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, తెగుళ్ల బెడద తక్కువగా ఉండటంతో పంట దిగుబడులు గణనీయంగా పెరిగాయి. ఎకరాకు మినుము, పెసర సాగు, తీత, నూర్పిడి పనులు పూర్తయ్యే నాటికి రూ.20 వేల నుంచి రూ.22 వేల వరకూ పెట్టుబడులు పెడుతున్నారు. ఏడు నుంచి తొమ్మిది క్వింటాళ్లకు పైగా దిగుబడులు లభిస్తున్నాయి. ఈ దఫా మినుములో ఎల్‌బీజీ 045, ఎల్‌బీజీ 09 విత్తన రకాలను రైతులు వ్యవసాయశాఖ నుంచి అందిన కిట్లను వినియోగించి సాగు చేశారు. ఈ విత్తనం సాగు చేసిన పొలాల్లో పది క్వింటాళ్ల వరకూ దిగుబడులు లభించాయి.

ధర బాగుంది



వాతావరణం అనుకూలించింది. తెగుళ్లు కూడా అంతంత మాత్రమే. మినుము పంట దిగుబడులు బాగున్నాయి. మార్కెట్‌లో మంచి ధరే పలుకుతోంది. వ్యవసాయశాఖ ఇచ్చిన కిట్లు ఎల్‌బీజీ 045, ఎల్‌బీజీ 09 రకాలను సాగు చేశాను. ఎకరాకు 8 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చింది.

– పటాకుల శ్రీనివాసరావు, రైతు, మంతెన, కంకిపాడు మండలం

ప్రత్యామ్నాయంతో లాభం



ఎప్పుడూ ఒకే విధమైన పంటలను సాగు చేయటం వల్ల దిగుబడులు ఆశించిన మేరకు రావు. పంట మార్పిడి విధానం అవలంబించాలి. రబీలో వరికి ప్రత్యామ్నాయంగా రైతులు అపరాలు, ఇతర పంటలను సాగు చేశారు. అపరాల దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. రైతులకు సాగు లాభదాయకంగా ఉంది.

– ఎస్.వై.వి.ఎస్.మనోహరరావు, జిల్లా వ్యవసాయాధికారి, కృష్ణాజిల్లా

విద్యార్థుల ఇష్టం మేరకే చదివించాలి



విజేతలతో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ తదితరులు

పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్

కృష్ణలంక(విజయవాడతూర్పు): విద్యార్థుల ఇష్టాన్ని తల్లిదండ్రులు గుర్తించి వారికి ఇష్టమైన చదువులు చదివించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ సూచించారు. అప్పుడే విద్యార్థులు చదువుల్లో రాణిస్తారని పేర్కొన్నారు. ఎడ్యుకేషనల్ ఎపిఫని ఆధ్వర్యంలో జనవరి 31న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ మెరిట్ టెస్ట్‌లో విజేతలైన విద్యార్థుల అభినందన సభ గవర్నర్‌పేట ఎంబీ విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. శ్రద్ధతో చదివి నిజాయితీగా పరీక్షలను ఎలా రాయాలో ఎడ్యుకేషనల్ ఎపిఫని మెరిట్ టెస్ట్–2023 విద్యార్థులకు నేర్పిందన్నారు. పదో తరగతి విద్యార్థుల బాగా చదివి ఏప్రిల్‌లో జరిగే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వం ఒకవైపు నాణ్యమైన విద్యను అందిస్తూ, మరో వైపు పాఠశాలలను ఆధునీకీకరించడం వల్లే ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ నిర్వహించిన ఆన్‌లైన్ మెరిట్ టెస్ట్‌లో విద్యార్థులు రాణించారని పేర్కొన్నారు. ఎడ్యుకేషనల్ ఎపిఫని అధ్యక్షుడు డాక్టర్ తవనం వెంకట్రావు మాట్లాడుతూ.. తమ సంస్థ పదేళ్ల ప్రయాణం, లక్ష్యాల గురించి వివరించారు. ఆర్జేడీ వి.ఎస్.సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తే అన్ని విషయాల్లో ముందుంటారని, ఆత్మవిశ్వాసంతో విజయబావుటాలు ఎగురవేస్తారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ చేతుల మీదుగా విజేతలైన 49 మంది విద్యార్థులకు రూ.9 లక్షల నగదు బహుమతులు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సంస్థ సభ్యుడు హేమచంద్, కోడ్ తంత్ర సంస్థ అధినేత టి.ఎస్.వి.రమణ, సీహెచ్.సుబ్రహ్మణ్యం, శివప్రసాద్, శ్రీకృష్ణ, నాగసురేష్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లాలో నలుగురు ఎస్ఐల బదిలీ

కోనేరుసెంటర్ (మచిలీపట్నం): జిల్లాలో నలుగురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ పి.జాషువా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. వీరవల్లి స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తున్న యు.ఎల్.సుబ్రహ్మణ్యంను హనుమాన్‌జంక్షన్ స్టేషన్‌కు, నందివాడ ఎస్ఐగా పనిచేస్తున్న ఎం. చిరంజీవిని వీరవల్లి స్టేషన్‌కు, కృష్ణా జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న పి.శిరీషను నందివాడ స్టేషన్‌కు, అవనిగడ్డ స్టేషన్‌లో (అటాచ్‌మెంట్) పనిచేస్తున్న కె. శ్రీనివాసరావును మచిలీపట్నం స్టేషన్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన వారంతా వెంటనే విధులకు హాజరుకావాలని ఆదేశించారు.

బావపై చాకుతో దాడి

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):తన భార్యను కాపురానికి పంపమని అడిగినందుకు బావపై బామమరిది చాకుతో దాడి చేసిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గుణదల వెటర్నరీ కాలనీకి చెందిన వై.నాగేంద్రకు చిట్టినగర్‌కు చెందిన యువతితో వివాహం అయింది. ఆ తర్వాత భార్యాభర్తల మధ్య గొడవలు వచ్చాయి. తన భార్యను కాపురానికి పంపించాలని శనివారం నాగేంద్ర అత్తారింటికి వెళ్లాడు. ఈ నేపథ్యంలో అత్త దుర్గ, మరిది వంశీదర్‌లు కలిసి నాగేంద్రపై దాడిచేయడంతో ఎడమ చేతికి గాయమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

రూ.5లక్షల విలువైన 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపుతున్న ఏసీపీ రవికిరణ్, పక్కన నిందితుడు గంగాధరరావు

కృష్ణలంక(విజయవాడతూర్పు): పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలు చోరీకి పాల్పడుతున్న నిందితుడు కుంచనపల్లి గంగాధరరావును కృష్ణలంక పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు నుంచి రూ.5లక్షల విలువైన 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఏసీపీ డాక్టర్ బి.రవికిరణ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. పీఎస్‌బీ ఎస్ సమీపంలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతున్నట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సీపీ టీకే రాణా ఆదేశాల మేరకు డీసీపీ విశాల్ గున్ని సూచనలతో తన పర్యవేక్షణలో కృష్ణలంక పీఎస్ సీఐ ఎం.వి.దుర్గారావు, క్రైమ్ ఎస్ఐ కృష్ణబాబు సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున సమాచారం మేరకు స్క్యూబ్రిడ్జి వద్ద ఒక ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించి చోరీ కేసులో అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సీఐ దుర్గారావు, ఎస్ఐ కృష్ణబాబు, సిబ్బందిని అభినందించారు.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్ట్

6 కిలోల గంజాయి స్వాధీనం


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ హనుమంతరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను భవానీపురం పోలీసులు అరెస్ట్ చేశారు. భవానీపురం పోలీసు స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఏసీపీ హనుమంతరావు కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం తాడేపల్లి గ్రామానికి చెందిన వల్లూరి నాగమణి, గొల్లపూడి మగ్గం పనులకు వచ్చిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన షేక్ అమినూర్, కరిబుల్లా లష్కర్, అబ్బాసు మొండల్ అరెస్టు అయిన వారిలో ఉన్నారు. వారి వద్ద నుంచి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అధికంగా డబ్బులు సంపాదించాలని తాడేపల్లికి చెందిన వల్లూరి నాగమణి గంజాయి వ్యాపారం చేస్తున్న తన పెద్ద కుమార్తె భర్త మహేష్ వద్ద గంజాయి కొనుగోలు చేసి మగ్గం పనుల నిమిత్తం గొల్లపూడికి వచ్చిన బెంగాల్ యువకులకు విక్రయిస్తోంది. కొద్ది కాలానికి ఆ యువకులు ఆమెతో కలిసి గంజాయి విక్రయించడం ప్రారంభించారు. బయట నుంచి గంజాయి తీసుకువచ్చి చిన్న పొట్లాలు కట్టి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలోని ఎట్కిన్‌సన్ స్కూల్ రోడ్డు నుంచి ఊర్మిళా నగర్ వెళ్లే దారిలోని ఖాళీ స్థలంలో నలుగురు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు శనివారం ఉదయం పోలీసులకు సమాచారం అందింది. లా- ఆర్డర్ డెప్యూటీ కమిషనర్-2, వెస్ట్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో భవానీపురం ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి తనిఖీ చేశారు. అక్కడ గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ ఎండి ఒమర్, ఎస్ఐలు రవీంద్ర, లాలం ప్రసాద్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

- కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు చక్కటి పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఆదేశించారు. మాతా, శిశు సంక్షేమ అధికారులతో శనివారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్, మునగ చెట్ల పెంపకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 1,475 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 93 వేల మంది చిన్నారులకు, 8,700 మంది గర్భిణులు, 10,300 మంది బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని పేర్కొన్నారు. చిన్నారులు, కిశోర బాలికలు, మహిళలలో రక్త హీనతను నివారించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్, న్యూట్రీ గార్డెన్, మునగ చెట్ల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటికే 50 శాతం అంగన్‌వాడీలలో కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, సీడీపీఓలు మంగమ్మ, టి.నాగమణి, భాగ్యరేఖ, లక్ష్మి భార్గవి, లలిత, కె. పుష్పలత, సత్యవతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ జవానుకు కన్నీటి వీడ్కోలు

- తండ్రికి తలకొరివి పెట్టిన తనయ
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు


మృతుడు చింతా రమేష్‌బాబు


తండ్రికి కొరివి పెడుతున్న పెద్ద కుమార్తె శ్వేత

ఉయ్యూరు: సీఐఎస్ఎఫ్ జవానుకు కన్నీటి వీడ్కోలు పలికారు. ఉయ్యూరుకు చెందిన చింతా రమేష్‌బాబు (53) విశాఖపట్నం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో సీఐఎస్ఎఫ్ జవానుగా పనిచేస్తున్నారు. గుండెపోటుతో గురువారం కన్నుమూశారు. భౌతికకాయాన్ని శుక్రవారం రాత్రి స్వగ్రామమైన ఉయ్యూరుకు తరలించారు. శనివారం రమేష్‌బాబు భౌతికకాయానికి అధికార లాంఛనాలతో సీఐఎస్ఎఫ్ జవానులు అంత్యక్రియలు జరిపించారు. జవాను రమేష్‌బాబుకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె శ్వేత, చిన్న కుమార్తె కీర్తి తండ్రికి అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించి కన్నీటి పర్యంతం అయ్యారు. హిందూ శ్మశానవాటికలో పెద్ద కుమార్తె శ్వేత తండ్రి భౌతికకాయానికి తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంది.

ఎడ్లపూటీ లాగుడు పోటీల విజేత అమృతలూరు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నెమలి(గంపలగూడెం): ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రముఖ ఆలయంగా విరాజిల్లుతున్న గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన జూనియర్స్ విభాగం ఎడ్లపూటీ లాగుడు పోటీలు శుక్రవారం రాత్రి కోలాహలంగా ముగిసింది. హోరాహోరీగా సాగిన పోటీలో మొత్తం 12 జతల ఎడ్లు పాల్గొన్నాయి. 8 నిమిషాల వ్యవధిలో క్వింటాన్నర బరువుతో పూటీ లాగుడు పోటీల నిర్వహించారు. విజేతల వివరాలు కమిటీ సభ్యులు తెలిపారు. బాపట్ల జిల్లా అమృతలూరు మండలం పెదపూడికి చెందిన ఆలా హరికృష్ణ యాదవ్ ఎడ్లు 2.176.3 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానం, బాపట్ల మండలం పోతురాజువారిపాలెంకు చెందిన రైతు కావూరి వెంకటేశ్వరరెడ్డి ఎడ్లు 2.081.1 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానం, చల్లపల్లి మండలం కొత్త మాజేరుకు చెందిన రైతు తుమ్మల ఝాన్సీ ఎడ్లు 2.058.3 అడుగుల దూరం లాగి తృతీయ స్థానం, చీరాలకు చెందిన గుంజి హేమంత్ ఎడ్లు 2.044.4 అడుగుల దూరం లాగి నాల్గో స్థానం, పురిటిగడ్డకు చెందిన బీబీఆర్ ఎడ్లు 1.871.6 అడుగుల దూరం లాగి ఐదో స్థానంలో నిలిచాయి. దాతల సహకారంతో విజేత ఎడ్ల యజమానులకు వరుసగా రూ. 20వేలు, రూ. 15వేలు, రూ. 12వేలు, రూ. 8వేలు, రూ. 5వేలను వైఎస్సార్ సీపీ నాయకులు కె.వినయ్‌కుమార్, సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు వెంకటకృష్ణ కమిటీ సభ్యులు వెంకటకృష్ణ, వీరప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ 100% పాస్‌గ్యారంటీ లేదా పూర్తి ఫీజు వాపస్ ఇది మా ఛాలెంజ్. డైరెక్టుగా 10th, ఇంటర్, వన్ సిట్టింగ్, డిగ్రీ, PG, B.Tech, All డిప్లొమా జూన్‌లో జరుగు పరీక్షలకు ఫీజు చెల్లించుటకు ఆఖరితేది 14/3/2023 SC, ST, BC అభ్యర్థులకు 50% రాయితీ ప్రగతి అకాడమీ, గుంటూరు. సెల్: 8142110230

■ ONE SITTING : 10th, 12th B.A; B.Com, B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA., BCA., MBA, MCA., Nursing, Pharmacy, LLB, B.Tech., M.Tech., from Recg., University in India (for Discontinued/Backlog Students) Exam in March / April. Contact : 73363 76874

DISTANCE EDUCATION

■ Prabhas College (Since 1994) VJA. Andhra/ANU Centre: MBA, MCA, MA, M.Com, M.Sc., BA, B.Com, B.Sc, B/M.Lis, B.Ed (R) ✆ 0866 - 2532525/1306, 94418 02525

■ ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమీ (Since : 2001) అధరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

■ ఆంధ్రా యూనివర్శిటీ (డిస్టెన్స్ మోడ్) B.A., B.Com., B.Sc., B.ZC, M.A., M.Com., M.Sc., MBA - Hosp. Admn. అడ్మిషన్స్ : శ్రీ సుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA. Ph : 92464 73036, 92904 36591. ప్రాక్టికల్ & ఎగ్జామ్ సెంటర్ : శ్రీ సుగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణా. ఫోన్ : 92928 05501

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

REAL ESTATE

■ గుడివాడ - పామర్రు నేషనల్ హైవేపై రోడ్డు ఫేస్ కలిగిన CRDA అప్రూవ్డ్ లేఅవుట్‌లో నాలుగు ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర : 94402 00007, 89855 56611

■ ఉయ్యూరులో మసీదు సెంటర్‌లో బందర్ రోడ్డు నుండి 2వ బిట్టు 272 చ॥గజములు ఉన్న బిల్డింగ్, ఖాళీ స్థలము కలిపి అమ్మబడును. ✆ 93969 02324

■ CRDA LPNo 23/2022 గేటెడ్ కమ్యూనిటీ రామవరప్పాడు దగ్గరలో 150 గ॥ల్లో ఇల్లు 40 లక్షలు. గజం 13,500/- లోన్ సౌకర్యం కలదు. ✆ 92460 30956, 92 906 68 557

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు, శ్రీనగర్, బృందావనగర్, జనచైతన్య, భావ్యం, సాయిటి, లాం, పలపతి, GPR, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, ప్రైవేట్ వెంచర్స్‌లో ప్లాట్స్ అ/కొ॥ 9553555773

FOR SALE

■ Running Function Hall, 8 Acres. Facing Vijayawada. Badrachalam Tollway, Near Tiruvuru ✆ 79892 22208, 98851 25422

FLAT FOR SALE

■ VJA ట్రైమ్ హాస్పిటల్ ఎదురు, అశోక్‌నగర్‌లో 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్స్ (2005 S.ft) ఫుల్లీ ఫర్నిష్డ్ గృహప్రవేశానికి సిద్ధంగా గలవి. తూర్పు ఫేస్ అమ్మకం ✆ 89789 76786, 88856 64444

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ సత్యనారాయణపురం బాబూరావు మేడ దగ్గర ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK ఫ్లాట్స్. నందమూరి నగర్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో 2 BHK, మారుతీనగర్‌లో 4 BHK, రామకృష్ణా పురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. ఫైపులరోడ్డు 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం. ✆ 94403 20398, 93934 24991, 92945 61111, 97007 76672

■ విజయవాడ మురళీనగర్, కానూరులో తూర్పు ఫేసింగ్‌తో ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఇండివిడ్యువల్ ఫ్లోర్స్ (1600Sft +250 Car Parking) అమ్మకం. ✆ 93988 38021

■ 2 BHK ఫ్లాట్ అమ్మకం, విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజ్ ఎదురుగా వున్న మెట్రో పాలిటన్ హోటల్ ప్రక్కన, 5వ నెం. రోడ్డు నందు సంయుక్త కాకతీయ అపార్ట్‌మెంట్ నందు S-3, 2nd ఫ్లోర్, 785 Sft అన్ని సౌకర్యంతో కలదు. 9160366336

■ 2 BHK Apartments for Sale in Eedupugallu with 2 Lifts Near to Airport. Cost : 15 Lakhs. Ph : 96426 61177

■ విజయవాడ గురునానక్ కాలనీలో NSC కళ్యాణమండపం దగ్గరలో ప్రముఖ అపార్ట్‌మెంట్‌లో రెండు ఫ్లోర్లు కలిపి 4560 చ॥అ॥లు మరియు 210 చ॥గ॥లు స్థలం గల డ్యూప్లెక్స్ అపార్ట్‌మెంట్ డైరెక్టుగా ఓనరే అమ్మబడును. 3కారు పార్కింగ్ కలవు. 8000013471

■ New RTC కాలనీ కోనేరు గార్డెన్స్ రోడ్‌లో ఫ్లాట్ నెం. 60, D.No. 74-12-6-3/11 గ్రూప్‌హౌస్ 2nd ఫ్లోరులో 1100 Sft గల 2 BHK ఫ్లాట్ అమ్మబడును. ఫ్లోరుకు 1 ఫ్లాట్ మాత్రమే. కార్ పార్కింగ్ కలదు. ఫోన్ : 74161 79667

■ 3BHK Flat for Sale @ Sri Sai Sannidhi Near Kaza Toll Gate Mangalagiri Opp to Nagarjuna University. Ph: 9491062255.

■ 2BHK North Facing 1100 Sft 48 Yards Car Parking, Lift, Generator Available in Penamaluru. 9440016530

HOUSE FOR SALE

■ పోరంకి బందరురోడ్డుకి అతి సమీపములో 150 గజాలలో ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్ ✆ 82477 87209, 79893 72762

■ కానూరు KCP కాలనీ సాయిబాబా గుడి దగ్గర తూర్పు ఫేస్, ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్ 2000 Sft 3 BHK గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94934 87416

LAND FOR SALE

■ ఆగిరిపల్లి దగ్గరలో శోభనాపురం గ్రామములో 15 సెంట్లు బో॥న వ్యవసాయ భూమి మామిడి మొక్కలతో అమ్మబడును. 1 సెంటు లక్ష రూపాయలు మాత్రమే. సంప్ర. సత్యశ్రీహరి ✆ 73309 34679

■ విశాఖలో పరవాడ దీపాంజలి నగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

స్థలం అమ్మకం
కంకిపాడు దగ్గర, బలివేంద్రపాలెం సెంటర్లో, హైవే ఫేసింగ్‌తో 170 x 480 ఉత్తరముఖం కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు. సంప్రదించండి.
8465086666

■ ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, జగ్గంపేట, హైవే 216, హాఫ్ km గుర్రపాలెం, దారురోడ్ ఆనుకొని లేఅవుట్‌కు అనువైన భూమి ఎ 5.05 సెంట్లు, ఎకరం 6 కోట్లు అమ్మబడును. 9296107984

PLOT FOR SALE

■ విజయవాడ, మిల్క్ ఫ్యాక్టరీకి 3 కి.మీ. దూరంలో నైనవరం ఖర్మద్యలో తారురోడ్డు మరియు కరెంట్ సౌకర్యంతో ఇంటి నిర్మాణానికి అనువైన ఓపెన్ ప్లాట్స్ కలవు ✆ 99126 02024

■ Vijayawada, Suryarao pet, Venkataratnam St., N/E Corner Road, 647 Sq.Yrd. Open Site Suitable for Hospitals / Commercial is for Sale. ✆ 9392118903, Whatsapp: 79930 73777

■ VJA బెంజిసర్కిల్‌కి 5 కిమీ గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- సంప్ర ✆ 93906 65999

■ VJA, ముస్తాబాదలో గేటెడ్ కమ్యూనిటీ నందు ఓపెన్ ప్లాట్లు, విల్లాస్, ఇండిపెండెంట్ హౌస్ (40 లక్షలకే) క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ ఎయిర్ థియేటర్, 70% లోన్. ✆ 9985940379

■ గోశాల 540 గ. కంకిపాడు 308, ఈడుపుగల్లు 200, 300, పటమట 450, మహానాడురోడ్డు 980, గొల్లపూడి 200, 300, కానూరు 200, 850, పోరంకి 300, 1000 గజాలు సేల్‌కు. ✆ 93928 18189

■ నున్న, ముస్తాబాద ఏరియాల్లో ఓపెన్ ప్లాట్లు 40అ. రోడ్లతో సెంటు 3,50,000/- మాత్రమే. న్యూ బైపాస్‌కు అతి దగ్గరలో స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 80746 99233

■ గ్రేటర్ విజయవాడ, బందరు రోడ్డుకి దగ్గరలో ఆకునూరు నందు తక్షణమే గృహనిర్మాణానికి అనువైన ప్లాట్లు గజం కేవలం 5,499/- మాత్రమే. సంప్ర: ✆ 91771 63333, 93900 42566

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 10 కి.మీ.ల్లో బందరు రోడ్డు ఫేస్‌తో గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు, హౌసెస్ & విల్లాస్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94404 83810, 97054 33765

■ రామలింగేశ్వరనగర్ (యనమలకుదురు), సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపులక్ష్మీపతిరోడ్ నందు, 206 చదరపు గజముల తూర్పుఫేస్ స్థలము అమ్మకము. (నోబ్రోకర్స్). 9440766825

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్డు, డ్రైనేజ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ. 6300/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

■ విజయవాడ అయ్యప్ప నగర్, బ్రిజిటి ఎంప్లాయిస్ కాలనీలో 11x78 కొలతలు గల ఖాళీ స్థలము అమ్మబడును. వివరములకు సంప్ర : 98499 98265, 96763 99934

■ అర్తంకి-ముండ్లమూరు రెసిడెన్షియల్ జోన్ కాండిల్ ప్లాంటేషన్, 22 సెంట్లు 8.8L వ్యాల్యు అడ్వాన్స్ రేటు 12 నెం॥ తరువాత రూ. 1,05,60,000 /- ఇది ల్యాండ్ రేటు. సంప్ర॥ ✆ 83411 83101

■ విజయవాడ మాచవరం SRR కాలేజి దగ్గర ఏలూరు రోడ్డులో 65 చ॥గ॥ పడమర ఫేస్ స్థలం అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం. ఫోన్: 9849977702.

■ 25 సెంట్లు కేవలం 5 లక్షలు మాత్రమే, వినుకొండ మహాగని ప్లాంటేషన్ 12 years మెయిన్‌టెనెన్స్ సంప్ర: 79894 93073.

TO-LET

■ మహానాడు రోడ్డు, విజయలక్ష్మి కాలనీ రోడ్డు నెం. 2, న్యూ 3 BHK, 1950 S.ft. కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. సంప్ర : ✆ 97017 33855, 86393 03699

■ యనమలకుదురు, భగత్‌సింగ్‌నగర్, అన్ని వసతులతో చిన్న ఫ్యామిలీకి కానీ (బ్యాచులర్స్) లేడీస్ & జంట్స్‌కు సెకండ్ ఫ్లోర్ పెంట్‌హౌస్ అద్దెకు ✆ 94412 79677

■ గాంధీనగర్, స్విమ్మింగ్‌పూల్ ఎదురు, 2 ఫ్లోర్ 3 BHK హౌస్, అన్ని వసతులతో అద్దెకు కలదు. సంప్రదించండి ✆ 96522 23528

■ రైల్వేస్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన G+2 5000 చ॥అ॥ల బిల్డింగ్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు. సంప్ర : ✆ 93473 55347

■ గాంధీనగర్ గోడౌన్ గాంధీనగర్ ఐనాక్స్ మరియు డిమార్ట్‌ల మధ్యలో 1240 చ.అ.ల గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. అద్దె చ.అడుగుకి రూ.24. సగము సగముగా (620 చ.అ.) కూడ విడదీసి ఇవ్వగలము. Ph: 9441081267, 9849418128

■ గాంధీనగర్ ఐనాక్స్ దగ్గర 650 చ.అ.ల ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. 1st floor, 2BHK with New Modular Kitchen, అద్దె చ.అడుగుకి రూ.22. Ph: 9441081267, 9849418128

COMMERCIAL FOR SALE

■ విజయవాడలోని ముఖ్యమైన రోడ్‌లో 236 చ॥గజాల ఆస్తి త్వరగా అమ్మకానికి కలదు. గోడౌన్లు, ఆఫీసులకు మాత్రమే అనుకూలం సంప్రదించండి. డా॥ లక్ష్మీ Ph: 7386597870 మరియు అవినాష్ Ph: 9000012612

TO-LET COMMERCIAL

■ VJA, Autonagar, 6th Road End, 6000 S.ft., Ground Floor, 3000 S.ft. 1st Floor Rent for Office / Godown ✆ 79046 14039, 86398 11544

■ 1100 S.ft. Ground Floor, East Facing for showrooms, Offices, Gogowns etc., Opp. PVP outgate, Mogalrajpuram, VJA ✆ 92480 44455 / 56

■ కానూరు పంచాయితీరాజ్ కాలనీ, విజయ పాలిటెక్నిక్ కాలేజి దగ్గర 3700 Sft గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 92464 99456, 94408 93357

■ BRTS, రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. G+3 బిల్డింగ్ 4800 sft (ఒక్కొక్క ఫ్లోర్ 1600 sft) లిఫ్ట్ కార్ పార్కింగ్ జనరేటర్ సౌకర్యంతో. సంప్ర॥ 89041 41888, 97039 99666

■ విజయవాడ గుణదల మెయిన్‌రోడ్డులో 500 చ॥గ॥లు స్థలం హోటల్స్‌కు గాని ఆఫీసులకు గాని వ్యాపార నిమిత్తం లీజుకు ఇవ్వబడును. సంప్ర: 8309674862

SERVICES

BUSINESS OFFER

■ Large Scale FDI Funds Hits from 10Cr & Above @ Reasonable ROI. Against Property/ Industries/ Business/ Projects/ Educational Groups. Ph: 9733522923

■ మంచి రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ నాన్‌వోవెన్ (జ్యూట్) క్యారీబ్యాగ్‌లు తయారీ మరియు ప్రింటింగ్ చేసే పరిశ్రమ అమ్మకానికి కలదు. విజయవాడ. సంప్ర ✆ 89199 93609

■ ప్రముఖ MNC కంపెనీలో పెట్టుబడి లేని బిజినెస్‌లో చేరి అధిక ఆదాయాన్ని సంపాదించుకొనే గొప్ప అవకాశం. పటమట, విజయవాడ. సంప్ర : ✆ 89191 00063

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

ASTROLOGY

■ శ్రీ సాయి త్రిశక్తి జ్యోతిష్యాలయం. ప్రశ్న-వాక్కు. పిల్లలు, పెద్దలు తప్పిపోయినా, వస్తువు పోయినా, ప్రతి సమస్యకు పరిష్కారం & తక్కువ ఖర్చుతో సామూహిక హోమాల కొరకు ✆ 88971 83599

HEALTH CARE

■ డా॥ D.K.V. ప్రసాద్, MS, M.Ch, జీర్ణకోశ క్యాన్సర్ సర్జరీ, లాపరోస్కోపిక్ సర్జరీ, ఎండోస్కోపి, కోలనోస్కోపి & అన్ని రకాల జీర్ణకోశ వ్యాధుల నిపుణులు. ✆ 9248446690, 9182939446

HOME CARE

■ శ్రీ దుర్గా హోంకేర్ సర్వీస్: వృద్ధులు, పేషంట్లకు, బేబీకేర్, వంట, ఇంటి పనిచేయుటకు వర్కర్స్‌ను మీ ఇంటికి పంపబడును & అనుభవం గల వారు కావలెను. ✆ 83091 38476, 90306 65552

కౌన్సిలింగ్

■ అన్ని కులములకు KR మ్యారేజ్ బ్యూరో & ఫ్యామిలీ మరియు ప్రీ మ్యారేజి కౌన్సెలింగ్ సెంటర్, సంప్రదించండి : ✆ 9110 700 589

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

■ మహిమ పెస్ట్ కంట్రోల్: వాసనలేని, మరకలుపడని కెమికల్స్‌తో 5 సం॥ గ్యారంటీతో చెదలు నివారించు సంస్థ. ✆ 9494 960 415, 9494 960 674

T.V. REPAIRS / SERVICES

■ LCD, LED, T.V. Repairs: * Sony * LG * Samsung * MI * VU T.V.లు రిపేర్ చేయబడును. * Door Step, * 1 day delivery, Toll free no. ✆ 96662 49249

MACHINARY FOR SALE

■ USED రెడీ మేడ్ చపాతి, పూరి తయారు చేయు మెషినరి (UNIT) అమ్మ కమునకు కలదు, హైదరాబాద్ ఫోన్ :7396798823

WANTED

■ ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పని చేయుటకు 30 సం॥లోపు అనుభవం కల Jr. అకౌంటెంట్స్ కావలెను. Qly : B.Com / CA CPT, CC పాస్/ఫెయిల్. 1 సం॥ అనుభవం Excel formulas, Tally ✆ 99129 39427

■ లక్ష్మీ భవాని ఏజెన్సీస్, భవానీపురం నందు పనిచేయుటకు Degree / Inter / Tally Accountant OC అభ్యర్థులు (Male) కావలెను. జీతం : 12,000-15,000 ✆ 94408 39728, 90320 89366

■ VJAలో ట్రాన్స్‌పోర్టర్స్ కంపెనీకి సూపర్‌వైజర్స్, టాలీలో అనుభవం గల అభ్యర్థులు కావలెను. Qul : B.Tech / Diploma in Electricals / Any Degree ✆ 91333 55679

■ నర్సస్ * ఫార్మాసిస్టు * అటెండెంట్స్ * వార్డు బాయ్స్ * సెక్యూరిటీ గార్డ్స్ * ఎలక్ట్రీషియన్స్ కావలెను. పూర్తి బయోడేటాతో కలవండి. 29-6-38, మక్కిన హాస్పిటల్, నక్కలరోడ్, సూర్యారావుపేట, VJA ✆ 0866-2441010, 94401 74463

■ Wanted Female Telecallers. Qly : Inter to Degree, Sal : 9K - 12K, Contact : ✆ 94925 12949, 94908 55959

■ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జి ఉన్న లేడీ టెలీకాలర్స్ కావలెను. సంప్ర : ✆ 98480 10449

■ ధనవంతులు, గొప్పవారి ఇళ్ళలో ఇంటి, వంట పని లేదా ఓల్డ్‌ఏజ్, చిన్నపిల్లలకు ఆయా పనులు చేయుటకు స్త్రీలు 20-45 సం॥లోపు వారు కావలెను. జీతం, ఉచితభోజన వసతి ✆ 88855 06477

■ ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థనందు పని చేయుటకు ప్రభుత్వ & ప్రైవేటు సంస్థల్లో రిటైర్డైన వారు, గృహిణులు కావలెను. 10th - PG, ఆకర్షణీయమైన జీతం +PF+ESI ✆ 83740 23440

■ విజయవాడ, లయోలా కాలేజ్ దగ్గర, హాస్పిటల్ నందు రిసెప్షనిస్ట్ (హోటల్ మేనేజ్‌మెంటు వారికి ప్రిఫరెన్స్), టెలీకాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను ✆ 8142 666 222

■ హైదరాబాద్‌లోని రెస్టారెంటుకు ఆంధ్రా భోజనం మరియు టిఫిన్స్ చేయుటకు వంటవారు కావలెను. వసతి, భోజనం, ESI+PF కలదు. మహిళలకు ప్రాధాన్యత. వంటచూసి జీతం నిర్ణయించబడును. ✆ 99662 45677

■ VJA, గాంధీనగర్ మెడికల్‌షాపులో పనిచేయుటకు అనుభవం గల యువతీ యువకులు కావలెను. మెడ్‌ప్లస్, అపోలోలో చేసినవారికి మొదటి ప్రాధాన్యత. ✆ 7386269935, 9959489959

■ విజయవాడలోగల హాస్పిటల్ కొరకు D.ortho, or ms.ortho and కంప్యూటర్ బేసిక్ నాలెడ్జి ఉన్న ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 7901299199

■ ప్రముఖ కో-ఆపరేటివ్‌లో గ్రూపు ఋణాలు ఇప్పుటకు క్రెడిట్ ఆఫీసర్స్ మరియు బ్రాంచ్ మేనేజర్స్ కావలెను. Location: విజయవాడ, శాలరీ నెగోషియబుల్. ✆ 93984 67332

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి ఫీల్డ్ ఆఫీసర్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 90599 28829

■ VJA గవర్నర్‌పేట, నవరంగ్ థియేటర్ వద్ద శ్రీ సారథి ఆటోమొబైల్ షాపు నందు పనిచేయుటకు బైక్ వైరింగ్ మెకానిక్స్ & హెల్పర్స్ కావలెను ✆ 95507 91946

■ బ్యాంకింగ్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ మరియు చిట్‌ఫండ్ రంగాలలో అనుభవజ్ఞులైన ఏజెంట్స్‌కి శుభవార్త. మీరు ఇచ్ఛితమైన నెలసరి ఆదాయాన్ని కోరుకుంటున్నారా? అయితే వెంటనే మా కొత్త ఆలోచనలో భాగస్వాములు కండి. వివరాలకు సంప్రదించగలరు. ✆ 93984 67332

■ Shifan Solutions is hiring IT freshers at Vijayawada. Q: B.E / B.Tech any branch, M.E, MCA, MBA, M.Sc/B.Sc Comp. ✆ 9160480333

■ సంపన్నుల ఇళ్ళలో మంచాన వున్న వృద్ధులను, పేషంట్లను వారి ఇంటి వద్దనే బాధ్యతగా చూసుకొనుటకు ఆయాలు, కేర్ టేకర్స్ M/F VJA కి కావలెను. Sal: 14-20K వసతి భోజనం. 9160835559, 7815835561

WANTED
KVR ASSOCIATES నందు లేడీ టెలీమార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-30 లేడీ టీమ్‌లీడర్స్ -5, ఆఫీస్ బాయ్స్-2 కావలెను
అర్హత: ఇంటర్, డిగ్రీ, పిజి.
లొకేషన్: విజయవాడ, (హాస్టల్ సౌకర్యం కలదు) జీతం: 10K - 30K + Incentives
Send your Resume : Kvrassociatesloans@gmail.com
8179168414, 8790808495

■ విజయవాడ & హనుమాన్‌జంక్షన్ పరిసర ప్రాంతాలలో ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 98669 47699, 94406 65041

■ శ్రీరామ్ ఫైనాన్స్ లి., బకింగ్‌హామ్‌పేట పోస్టాఫీసు దగ్గర, గవర్నరుపేట, విజయవాడ బ్రాంచి నందు పనిచేయుటకు మార్కెటింగ్ & రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ, వయస్సు : 30 సం॥లోపు సంప్ర. ✆ 80088 02379, 90593 85227

■ Wanted Photoshop Designers / Experts to work in Digital Agency expe. 0-5 yrs, Near Benz Circle, VJA. ✆ 93923 01411, 82474 45195

■ Wanted Male / Female Receiptionist for a reputed Hotel in Vijayawada. Q. Any Dgree, Age below 45 yrs. ✆ 77807 90775, 90300 24268

■ సెక్యూరిటీ గార్డ్‌లు కావలెను. జీతం 12000/- మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. జీతం 9,000/-, నెలకు 4 సెలవులు. ✆ 94948 51699

■ కానూరులోని MBBS కన్సల్టెన్సీ ఆఫీసుకు డిగ్రీ చదివిన లేడీ టెలీకాలర్స్ (Freshers) కావలెను. Salary: 8 to 10K, Incentives 5,000/- (9.30am-6pm) ✆ 93983 23577

■ మచిలీపట్నంలోని ప్రముఖ చిల్డ్రన్స్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల ANM, GNM & ఇంటర్ చదివిన నర్సులు కావలెను. ✆ 08672 - 221528

■ పటమటలో మెటర్నిటీ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం గల నర్సులు మరియు ఇంటర్ పాసైన వారు కావలెను. ✆ 99897 92830

■ Wanted Telecallers (F) & Admission Councellers (F) for working in Reputed University Regional Admission Office in Vijayawada. For details Contact: ✆ 88853 14925, 88859 24925.

■ అజిత్‌సింగ్‌నగర్, రామవరప్పాడు, గొల్లపూడి ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 Hrs.10,000/-, 12 Hrs 12,000/-, 4 W/Offs., Q:10th (P/F), Age 50 Below ✆ 97034 65118

■ సెక్యూరిటీ గార్డులు (మగ) కావలెను. 8 గం. డ్యూటీ, జీతం: 10 వేలు 12 గం. డ్యూటీ, జీతం: 15 వేలు విజయవాడలో మాత్రమే. సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 86393 88373

■ విజయవాడలో గల ప్రముఖ 3 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ - 2, క్యాప్టెన్స్ - 2, స్టీవర్డ్స్ - 2, రెస్టారెంట్ మేనేజర్ - 2 కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. లేడీస్ మాత్రమే. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 91777 79277

■ Wanted Service Technicians, Office Executives, Office boy for Ashok Leyland Service Dealer Contact: 8499017199, 9346004721

■ రిలయన్స్ వేర్‌హౌస్‌లో కంకిపాడు నందు పని చేయుటకు కీ అకౌంట్ మేనేజర్ Q: Any డిగ్రీ అపైన Exp. సూపర్‌వైజర్స్ & DEO's కావలెను. Q: ఇంటర్ అపైన. email: hr@tssupplychain.com

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 90595 09586

■ విజయవాడ టౌన్, బందర్ రోడ్‌లో PWD గ్రౌండ్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ (Security Guards) & ఫీల్డ్ ఆఫీసర్ కావలెను, జీ:12,000/- (PF & ESI), 8074444019, 9059369800.

■ గుంటూరులో రెస్టారెంట్ నందు పనిచేయుటకు సప్లయర్స్/ క్లీనర్స్ పురుషులు కావలెను. 12 గం. డ్యూటీ, జీతం: 10,000/- ఫోన్: 73060 02856

■ గుంటూరు, రెస్టారెంట్‌లో ఛైనీస్ ఫాస్ట్‌ఫుడ్ ఐటమ్స్ / ఇండియన్ కర్రీ ఐటమ్స్ చేయుటకు వంట మాస్టర్లు / అసిస్టెంట్స్ కావలెను. 12 డ్యూటీ. ఫోన్: 73060 02856

■ కొత్తగా తెరవబడిన కంపెనీలో వర్క్ చేయుటకు యువతి/ యువకులు కావలెను. Qul: 10th - ఏదైనా డిగ్రీ, ITI డిప్లొమా. Age: 18 to 40, జీతం: 13000-18000/- 9381274704, 6300897433

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ కావలెను. సంప్రదించండి. ✆ : 96633 63813 ' 9493618283

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము, హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీవార్డెన్స్, లేడీసూపర్‌వైజర్స్, నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు, భార్యాభర్తలు, వాచ్‌మెన్ కావలెను. Ph : 9391036931 / 9246585901

■ Wanted Pharma Area Sales Managers for Seronpharma Pvt. Ltd., Chennai With Min. 1year Experience or 5 Years Experience in Medical Rep. For Vijayawada HQ. Ph : 9600091356, 9840422539, Mail: seronindia@yahoo.co.in.

■ విజయవాడలో Ecomet 6 Wheel Truck 24 అడుగుల వాహనం నడుపుటకు డ్రైవర్స్ కావలెను. Ph: 8919850495

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 16K-18K విజయవాడ. Ph: 9640528899/ 9640648899

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో॥వ॥ ఫ్రీ, Hyd. Ph: 7995374999



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.